


\\ drawing by \\ SATYA-@123 Y.T //

Scanned with OKEN Scanner

సంపాదకీయం

1986లో నేషనల్ కౌన్సిల్ ఫర్ సైన్స్ అండ్ టెక్నాలజీ కమ్యూనికేషన్ (NCSTC) ఫిబ్రవరి 28 న నేషనల్ సైన్స్ డే గా గుర్తించాలని భారత ప్రభుత్వాన్ని కోరింది. దీని కార్యక్రమం భారత దేశం అంతటా పాఠశాలలు, కళాశాలలు, విశ్వ విద్యాలయాలు మరియు ఇతర విద్యా, శాస్త్రీయ, సాంకేతిక, వైద్య మరియు పరిశోధనా సంస్థలలో జరుపుకుంటారు.

భారతీయ సైన్స్ డే ను ప్రతి సంవత్సరము ఫిబ్రవరి 28 న ఘనంగా నిర్వహిస్తున్నారు. భౌతిక శాస్త్ర పరిశోధనలను మలుపు తిప్పిన కీలక విషయం "రామన్ ఎఫెక్ట్" ను భారతీయ శాస్త్రవేత్త సి.వి. రామన్ కనుగొన్నారు. అందువలన ఫిబ్రవరి 28, 1928 న రామన్ ఎఫెక్ట్ అంటే పారదర్శకంగా ఉన్న ఘన లేదా ద్రవ లేదా వాయు మధ్యమం గుండా కాంతిని ప్రసరింప చేసినప్పుడు అది తన స్వభావాన్ని మార్చుకుంటుంది. ఈ కీలక విషయాన్ని 1928 మార్చి 16 న బెంగుళూరులో జరిగిన శాస్త్రజ్ఞుల సదస్సులో చూపించారు. బ్రిటిష్ ప్రభుత్వం 1929లో నైట్ హుడ్ బిరుదుతో సత్కరించింది. ఈ రామన్ ఎఫెక్ట్ కూడా ధరచేయని అసాంఖ్యమైనది. అందులో 200 రకాల పంక్తులు పరికరాలలో ఈ విషయం నిరూపణ జరగటం అద్భుతము అని ప్రపంచ శాస్త్రజ్ఞులందరూ రామన్ ను అభినందించారు.. 1930 లో నోబెల్ బహుమతి ప్రదానం చేశారు. 1954 లో భారతరత్న అవార్డు బహుకరించిన సమయంలో సందేశాత్మక ఉపన్యాసం ఇస్తూ విజ్ఞాన శాస్త్ర సారాంశం ప్రయోగశాలలో పరికరాలలో వికసించదు. నిరంతర పరిశోధన, స్వతంత్రంగా ఆలోచించే ప్రవృత్తి అంటూ సైన్స్ అభివృద్ధికి పాటుపడిన ఆ మహానీయుడు 1970 నవంబరు 20 న మరణించారు.

డి. భాగ్యవేణి
తెలుగు అధ్యాపకులు

## సిబ్బంది

గౌరవ సంపాదకులు :- డా॥ డి. ఉమారాణి, ప్రిన్సిపాల్
ప్రధాన సంపాదకులు :- డి. భాగ్యవేణి, తెలుగు అధ్యా॥
ఉప సంపాదకులు :- కు. ఎ. వీరకుమారి, అర్థశాస్త్ర విభాగం
ముఖచిత్ర అలంకరణ :- ఎమ్. సత్యరాఘవేంద్ర IB.Com C.
2023-24 Batch
ఎంబ్లం సృజన :- బి. జి. దయాకర్ III బి.కాం C.A
2021-22 Batch

## విషయ సూచిక


| క్రమసంఖ్య | అంశం పేరు | రచయిత పేరు | పుట |
|---|---|---|---|
| 1. | ప్రపంచవన్యప్రాణి దినోత్సవం | వి. కరుణా కుమార్, I బి.కామ్ (కంప్యూటర్స్) | 1-2 |
| 2. | పత్రికలు - రాజకీయాలు | ఎమ్. వంశీ, I బి.కామ్ కంప్యూటర్స్ | 3-4 |
| 3. | రేడియో | డి. నవ్యత, I బి.కామ్ జనరల్ | 5-6 |
| 4. | అంతర్జాతీయమాతృభాషా దినోత్సవం | ఎ. చందులత, I బి.ఎ | 7-8 |
| 5. | మాకు నచ్చిన కవి | Y. అనిత, I బి.ఎ | 9-12 |
| 6. | పర్యావరణ పరిరక్షణ | డి. యామిని, II బి.వొ. లైవ్‌స్టాక్ | 13-14 |
| 7. | ప్రకృతి వైపరీత్యాలు | ఎమ్. సాత్విక, II బి.ఎ | 15-16 |
| 8. | అసలైన అన్నదమ్ములు | వి. ప్రమీలా రాణి, II బి. ఎస్సీ కంప్యూటర్స్ | 17-18 |
| 9. | బాబూ రాజేంద్రప్రసాద్ | జి.ఆర్.వి. అక్షిత, I బి.కామ్ జనరల్ | 19-24 |
| 10. | జాతీయ సైన్స్ దినోత్సవం | ఎన్. సుజన, II బి.ఎస్సీ కంప్యూటర్స్ | 25-26 |
| 11. | సి. వి. రామన్ | కె. ఆశాలత, II బి. ఎస్సీ కంప్యూటర్స్ | 27-29 |


Scanned with OKEN Scanner

## నేషనల్ క్యాన్సర్ అవేర్నెస్ డే: (7th నవంబర్)

ప్రతి సం॥ నవంబర్ "7వ" ప్రాణాంతక వ్యాధుల సంబంధ అవగాహన పెంపొందించడానికి భారతదేశం జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవాన్ని జరుపుకుంటుంది. సెప్టెంబర్ '2014' లో కేంద్ర ఆరోగ్య మంత్రి "డా॥ హర్షవర్ధన్" ఈ రోజును ప్రకటించారు. ఈ రోజు నవంబర్ లో ప్రసిద్ధి చెందిన శాస్త్రవేత్తల్లో ఒకరు, మరియు నోబెల్ గ్రహీత "మేరీ క్యూరీ" పుట్టినదినాన్ని సూచిస్తుంది. ఈ రోజు ముందస్తు దశల పై గుర్తించిన క్యాన్సర్ కు నివారణ కనుగొనడంలో దోహదపడుతుంది.

## ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం యొక్క ప్రాముఖ్యత:-

క్యాన్సర్ అనేది శరీరంలోని కొన్ని కణాలు అనియంత్రితంగా అభివృద్ధి చెంది శరీరంలోని ఇతర భాగాలకు వ్యాపించే వ్యాధి. ప్రపంచవ్యాప్తంగా, క్యాన్సర్ మరణాలకు ప్రధాన కారణం, 2020 లో కోటి మంది పైగా మరణాలు సంభవించాయి.

భారతదేశంలో, 2022లో 19 మరియు 20 లక్షల (Cases) కేసులు నమోదయ్యాయి. పొగాకు వాడకం, అధిక మద్యం సేవించడం, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, శారీరక వ్యాయామం లేకపోవడం మరియు వాయు కాలుష్యానికి గురికావడం వంటివి క్యాన్సర్ కు ప్రమాద కారకాలు.

ముఖ్యంగా, క్యాన్సర్ స్క్రీనింగ్, నివారణ మరియు చికిత్స పై సాధారణ అవగాహన భారతీయ మరియు ప్రపంచ జనాభాలో తక్కువగా ఉంది, ముఖ్యంగా తక్కువ మరియు మధ్య ఆదాయాలు కలిగిన వివిధ దేశాలలో క్యాన్సర్ ప్రాబల్యం పెరుగుదలకు దారి తీస్తుంది. మరియు దానిని పరిష్కరించాల్సిన అవసరం ఉంది.

Scanned with OKEN Scanner

## ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం చరిత్ర:-

ఫిబ్రవరి 4, 2000న, వరల్డ్ సమ్మిట్ అగైనెస్ట్ క్యాన్సర్ ఫర్ ది న్యూ మిలీనియం పారిస్‌లో జరిగింది, ఇది ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం యొక్క ప్రారంభాన్ని సూచిస్తుంది. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని ప్రోత్సహించడం అనేది పారిస్ చార్టర్‌లో కీలకమైన అంశం, ఇది క్యాన్సర్ పరిశోధన, నివారణ, రోగుల సంరక్షణ, అవగాహన మరియు ప్రపంచవ్యాప్త సమీకరణను ముందుకు తీసుకెళ్లడానికి ప్రయత్నిస్తుంది.

## క్యాన్సర్ నివారణ:-

* పండ్లు మరియు కూరగాయలు అధికంగా మరియు తక్కువ ప్రాసెస్ చేసిన ఆహారాలు మరియు రెడ్ మీట్‌లో పరిమితమైన ఆహారం తీసుకోవటం.
* రెగ్యులర్ వ్యాయామం మరియు ఆరోగ్యకరమైన బరువు నిర్వహణ
* పొగాకు ఉత్పత్తుల వాడకానికి దూరంగా ఉండటం.
* పరిమిత మద్యం వినియోగం.
* అతినీలలోహిత కిరణాల నుండి జాగ్రత్తలు తీసుకోవటంలో సన్ స్క్రీన్ ఉపయోగించటం మరియు రక్షిత దుస్తులు ధరించటం వంటివి ఉన్నాయి.
* సిఫార్సు చేయబడిన స్క్రీనింగ్‌లకి రోజూ హాజరవటం.
* పర్యావరణంలో హానికరమైన రసాయనాలకు గురికాకుండా నివారించటం.
* క్యాన్సరుకు కారణమయ్యే వైరస్ హ్యూమన్ పాపిల్లోమా వైరస్ (HPV)కి వ్యతిరేకంగా టీకాలు వేయటం.

Scanned with OKEN Scanner

## పత్రికలు - రాజకీయాలు

M. Vamsi
I B.com (cm)

ఆధునిక కాలంలో వార్తపత్రికలకు సముచితమైన స్థానం ఉంది. ప్రపంచంలోను దేశంలోను ప్రాంతీయంగాను జరిగిన జరుగుతున్న జరుగుబోవు వార్తలను ఎప్పటికప్పుడు వార్తపత్రికలు అందిస్తున్నాయి. ముఖ్యంగా ఈ కాలంలో రాజకీయవేత్తలు ఎక్కువగా వస్తున్నాయి. కొన్ని పత్రికలు ఏదో ఒక రాజకీయ పార్టీకి అండగా నిలవడం ఆ పార్టీలకు అండగా నిలవడం. ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలు ఇవ్వడం చాలా శోచనీయం.

<u>పత్రికల వివరాలు</u>: ప్రపంచంలో మొదటి వార్తపత్రిక వెనిస్ నగరంలో వెలువడింది. 1620 నాటికి ప్రపంచంలో వార్తపత్రికలు బాగా ప్రచారంలోకి వచ్చాయి. మన దేశంలో పత్రికల సంఖ్య బాగా పెరుగుతుంది. దేశంలోని అన్ని భాషల్లో వస్తున్నాయి. ఒక్కొ పత్రిక ఒక్కొ పార్టీని సమర్థించడం చాలా బాధాకరం.

<u>పత్రికలు - రాజకీయాలు</u>: రాష్ట్రంలోని ముఖ్యంగా ఈనాడు పత్రిక ఎక్కువ కాపీలతో వస్తుంది. తరువాత ఆంధ్రజ్యోతి పత్రిక కూడా ఎక్కువ కాపీలతో వస్తుంది. ఈ రెండు పత్రికలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా కథనాలు రాస్తున్నాయి, ప్రభుత్వ అవినీతిని కడిగివేస్తున్నాయి, తెలుగుదేశం పార్టీని సమర్థిస్తున్నాయి. ఇదే విధంగా ఈమధ్యన కాలంలో వచ్చిన సాక్షి దినపత్రిక సాక్షి. ఇది పూర్తిగా అధికార పక్షాన్ని పూర్తిగా సమర్థిస్తుంది. ప్రతి పక్షాన్ని నిందిస్తుంది.

Scanned with OKEN Scanner

ప్రభుత్వ అనేక కార్యక్రమాలను వెల్లడించాలి. వాటిని ప్రోత్సహించాలి. అభినందించాలి. మరియు ప్రభుత్వాన్ని ఏదోఒక పార్టీని సమర్థించడం మంచిదికాదు. నిజానికి పత్రికలు ప్రజా మనోగతాన్ని ఏదోఒక పార్టీలను సమర్థించడం మంచిదికాదు. నిజానికి పత్రికలు ప్రజల మనోగతాన్ని వివరించే సాధనాలుగా ఉండాలి అవసరాలు వారికి తెలియాలి.

<u>పత్రికల కర్తవ్యం</u>: మనదేశంలో పత్రికలకు పూర్తి స్వేచ్ఛ ఉంది. అవి పరిశోధనాత్మకంగా విషయాలను చర్చించి సంపాదకీయాలు రాస్తాయి ఈ సంపాదకీయాలు ప్రభుత్వానికి మార్గదర్శకాలుగా నిలవాలి సమాజంలో జరుగుతున్న మంచి చెడులను ప్రభుత్వానికి ప్రజలకు వివరించాలి విద్యావేత్తల శాస్త్రజ్ఞుల భావాలను ప్రచురించాలి ప్రభుత్వం కూడా తమకు వ్యతిరేకంగా రాస్తున్న పత్రికలపై ఆంక్షలను విధించకూడదు అలాంటి పత్రికపై విధించకూడదు. అలాంటి కార్యాలయాలపై జరిగిన ప్రజాస్వామ్యానికి విఘాతం పత్రికలు ప్రభుత్వంపై కక్షపట్టి ప్రజలకు అందగా ప్రజల పక్షం వహించాలి అలాగే ప్రజాస్వామ్య మనదేశం పురోగమిస్తుంది.

భారతదేశంలో 1923 వ సంవత్సరంలో సినిమా ప్రారంభానికి బీజం పడింది. 1927 నుండి సినిమా శబ్దంతో ప్రారంభమయ్యాయి. ఇంపీ-రియల్ ఫిల్మ్ కంపెనీ అనే ప్రత్యేక సంస్థ సినిమా నిర్మాణ ప్రారంభించటానికి ప్రభుత్వంతో ఉద్యమం చేపట్టింది. 1937లో ఇది ఇండియన్ సినిమాగా అని పేరు మార్చారు. 1957లో 'ఫిలింస్ డివిజన్'గా మారింది. కేంద్రంలోని ప్రభుత్వం దీనికి తీసుకొచ్చారు. 1993 నుంచి భారతదేశంలోకి విదేశీ ప్రసారాలకు అనుమతి సినిమా వ్యవస్థలకు ఉపయోగం చేకూరింది. సినిమా ప్రసారాల్లో ప్రసారాలు, చర్చలు, సంభాషణలు, వార్త, శాస్త్రం, వ్యవసాయం, విజ్ఞానం వంటి అనేక అంశాలకు సంబంధించిన కార్యక్రమాలు ప్రసారం అవుతున్నాయి.

తెలుగులో సాంఘికపరమైన కార్యక్రమాలు సినిమాలో మొదట-మొదటి 'చిత్ర' (వర్ణం) నుండి 1938 జూన్ 16 వ తేదీన ప్రసారమయ్యాయి. ఈ సినిమా ప్రసారాలు ప్రేక్షకులలో ఆసక్తిని పెంచింది. ప్రస్తుతం ఎక్కువ మంది సినిమా ప్రసారాలకు ఆకర్షణం పెరిగింది. అలా మళ్లీ శ్రోతలను సంపాదించింది. సినిమా ప్రకటన నిర్మాతలకు చేసే ప్రధాన మాధ్యమం అని చెప్పవచ్చు నేడు గుర్తుంచుకోవాలి. ప్రకటనలు, ధారావాహికలు, వార్తలు వంటి సినిమా ప్రసారాలను చూస్తున్న గానీ.... నిర్మాతలను ప్రత్యేకంగా చేపట్టి ఉండాలి. శ్రోత అనే వినియోగం వైపు దృష్టి సారించి ప్రధాన లక్ష్యం చేపట్టడం సినిమా విస్తృత మాధ్యమంగా ఉపయోగించి. ప్రాథమిక సినిమాల్లో మొదట్లో కేవలం మూకీలు మాత్రమే ఉండేవి, మాటలు ఉపయోగించేవారు. కేవలం దృశ్యాలు మాత్రమే ప్రదర్శించి ప్రాథమిక సినిమాలు ప్రదర్శింపబడేవి. మొదట్లో మూకీలుగా కేవలం సినిమాకు అనే భాష మాటల ప్రత్యేకంగా ఉండేది. చిత్రాలలో మాటలు ప్రదర్శించబడ్డాయి. సినిమా అనే శబ్ద ఆ కాలంలో ఆ మాటల్లో

అర్థం చేసుకోగలిగేలా ప్రశాంతంగా ఉండాలి. ఉపాధ్యాయుడు ఉపాధ్యాయుని
లాంటి ఒకరికి ఒకరికి అర్థం కావాలంటే ప్రతి విద్యార్థి
తన బాధ్యతలను తెలుసుకోవాలి. తన దిశానిర్దేశం
ఈ విధంగా నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలి.

మంచి నాయకుడికి ఉండవలసిన ముఖ్యమైన లక్షణాలు:

1. నాయకుడికి ధైర్యం ఎక్కువగా ఉండాలి. ఎదుటి వారితో ప్రశాంతంగా ఉండాలి.

2. సానుభూతి (సహానుభూతి) కలిగి ఉండి ఇతరులను అర్థం చేసుకొని ప్రేమగా మాట్లాడగలగాలి.

3. నిజాయితీ, న్యాయం నాయకునికి ఉండాల్సిన ముఖ్య లక్షణాలు.

4. ఉత్సాహం, ఉత్తేజం, సృజనాత్మకత, ధైర్యం, ఆత్మవిశ్వాసం వ్యక్తిత్వంలో సమానంగా ప్రతిబింబించాలి.

5. నాయకత్వంలో ఆదర్శంగా ఉండాలి. ఇతరుల పట్ల గౌరవం చూపాలి.

6. ప్రసంగం ఆకర్షణీయమైన శైలి ఉండాలి.

7. అనుభవపూర్వక విధానాలు, ఉదాహరణలు ఉపయోగించాలి.

8. సమస్యలను పరిష్కరించే సామర్థ్యం కలిగి ఉండాలి. ఉదా: ఒక వ్యక్తికి ఇబ్బంది వస్తే సహాయం చేయాలి. కష్టకాలంలో ఒకరికి ఒకరు తోడుగా నిలబడాలి.

A. Bindu Latha
I B.A

# అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

ప్రతి సంవత్సరము ఫిబ్రవరి 21 న ప్రపంచవ్యాప్తంగా మాతృభాషా దినోత్సవాన్ని నిర్వహించవలసిందిగా యునెస్కో 30 వ సాధారణ మహాసభ 1999 నవంబరు 17-న ప్రకటించింది. మనిషి జీవితంలో మొదటిగా నేర్చుకునే భాష మాతృభాష. తల్లి ఒడే బిడ్డకు తొలిబడి. తన తల్లిని ఏ పేరుతో పిలుచుకుంటున్నా ఆ బిడ్డ ఎలా పిలుస్తాడో మాతృభాష కూడా అంతే.

"ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్" అని "దేశ భాషలందు తెలుగు లెస్స" అని కీర్తింపబడిన మధురమైన భాష మన మాతృభాష తెలుగు. కడలి అలంచులు దాటి కదిలింది తెలుగు

పడమర లోయలను దాటి విరిసింది తెలుగు

ప్రపంచ భాషలలో ప్రశస్తిని పొందిన తెలుగు భాష ఆ చిరకాలంలోనే అంతరించిపోయే భాషగా యునెస్కో పేర్కొన్నది. ఇది తెలుగు వారందరిని పరితపింప చేస్తుంది. మన మాతృభాష ప్రపంచ వేదికపై అక్షరాలా చెరగని భాషగా నిలుపుకోవలసిన బాధ్యత స్వీకరించడం, తెలుగు భాషాభిమానుల ప్రధాన కర్తవ్యం. ఈ నాడు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలుగు భాషామతల్లి కీర్తి కిరీటంలో ఆణిముత్యాలై వెలసిన కొన్ని సాహిత్య ప్రక్రియల పై విశ్లేషణను వివరించి, తెలుగు సాహిత్యం ఎల్ల మన్నన కలిగించే లక్ష్యంతో మాతృభాషా దినోత్సవం నాడు విశ్వాత్మ సాహిత్యరూపాన్ని ప్రపంచంలోని తెలుగువారందరికి భాష యొక్క గొప్పతనాన్ని చెప్పవలసి యున్నది.

అమ్మ మాటే మాతృభాష. అందుకే ప్రతి బిడ్డ అమ్మను కాపాడుకున్నట్టే మాతృభాషను కాపాడుకోవాలి. మనం కూడా కొన్ని ఇతర భాషలను నేర్చుకోవడంలో తప్పులేదు. అయితే వాటి ప్రభావం మాతృభాషపై పడకుండా చూసుకోవాలి. మాతృభాషను పరిరక్షించుకోవాలి.

ప్రపంచంలోని చిన్న పెద్ద భాషలన్నింటినీ రక్షించుకోవాలి.
భాషతో సాంస్కృతిక వైవిధ్యాన్ని కాపాడుకోవడం ద్వారా
మనం జీవ వైవిధ్యాన్ని కాపాడుకోగలమని యునెస్కో
చెబుతుంది. బహుభాషల విధానాన్ని ప్రోత్సహించా
లని అది వర్గాల దృష్టిని, శాస్త్రీయ తత్వజ్ఞానాన్ని పెం
దిస్తుంది. అయితే మాతృభాషను కాపాడుకుంటూ
దాని ద్వారానే తక్కిన భాషల్ని నేర్చుకోవడం అ
విజ్ఞానాన్ని పొందడం సరైన మార్గం అని యునెస్కో
వెల్లడించింది.

అభివృద్ధి, శాంతి భద్రతలు సయోధ్య
తోనే ఆయా భాషలు కూడా ఏర్పడతాయి. అనేక
క్షీణం. పారిస్ లో ఉన్న యునెస్కో కేంద్ర కార్యాలయం
లో ఫిబ్రవరి 21న ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వ
హించనున్నారు. వివిధ సెమినార్లు, ఒక వర్క్ షాప్
జరగనున్నాయి. భాషల వెక్కిరింపుపై ఒక డిబేట్
కూడా జరగనుంది. మొత్తంగా చూసుకుంటే
ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భాషలను సంరక్షించు
ఇతర భాషలను నేర్చుకోవడానికి మాతృభాషనే
ఉపయోగించుకోవడమే ప్రధాన అంశంగా
ఈ అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం
నిర్వహిస్తుంది.

# మీకు నచ్చిన కవి

Y. Anitha
I. B.A

నాకు నచ్చిన కవి శ్రీశ్రీ పూర్తి పేరు శ్రీరంగం శ్రీనివాసరావు. శ్రీశ్రీ ఆంధ్ర కవిత్వంలో అభ్యుదయ కవిత్వ రథసారథి శ్రీశ్రీ 1940 తరువాత ఒక దశాబ్దం పాటు ఆంధ్ర సాహిత్యాన్ని ఉత్తేజితం చేసిన అభ్యుదయ కవిత్వానికి మూల విరాట్టు ఇతడు భావకవిత్వానికి విరుద్ధంగా కేవలం వ్యతిరేకమే కాకుండా తానొక కార్యక్రమం ఊపిరిగా గల ఒక సరికొత్త కవితారీతికి పాదులు త్రవ్విన నిష్ఠ వాస్తవికలతో పాటు అధివాస్తవికతను, వ్యక్తి చైతన్యంతో పాటు సంఘ చైతన్యాన్ని సమాసాధికారంతో ప్రదర్శించిన ప్రవక్త శ్రీశ్రీ అని పి.నా.రె చెప్పారు

శ్రీ శ్రీ చాలా గ్రంథాలు వ్రాశారు. శ్రీశ్రీ ప్రాథమిక దశలో సంస్కృతాంధ్ర సాహిత్యాన్ని మథించారు చిన్నతనం లోనే సావిత్రి సత్యవంతులు అనే పద్య నాటకాన్ని పరిణయ రహస్యం అనే నవలను వ్రాశారు. మొదట్లో భావ కవిత్వం చెప్పారు మరికొన్నిట్టి ప్రభావానికి. సరళం మహా ప్రస్థానము రచించారు. పెట్టుబడి దారుల దౌర్జన్యాలను నిత్య కష్టాలు పడుతున్న శ్రామికులు సాక్షీయమనే కార్మిక వర్గాల కర్తవ్యానికి కలం చేతబట్టారు. అదియునే మహా ప్రస్థానం గ్రంథం. ఆధునికాంధ్ర సాహిత్యంలో. యుగంటారూనమైనది. దీనిని మొదట్లో దస్త్రంలో అజ్ఞాత గాయనంలో వ్రాశారు కృష్ణశాస్త్రి తన బాధను అందరిలోనూ వలికిస్తే. శ్రీశ్రీ, అందరి బాధలు తనలో. అందరిలో. వలికిస్తే. శ్రీశ్రీ అందరి బాధలు తనవే పలికిస్తాడు.

Scanned with OKEN Scanner

ఎగురు దినము సమాజంలోని. సమ సమాజంలోకి వెళ్ళడం అనే అర్థంలో మహాప్రస్థానం అన్న పదాన్ని శ్రీశ్రీ వాడారు. మహాప్రస్థానంలో ఒక నినాదంగా కవి నూతన పదం వాడారు. పతితులార! భ్రష్టులార! ఏడవకండేడవకండి! అని వచ్చును. మహాప్రస్థానం గీతం స్తుంది ఒక ఉత్తేజితా యాత్రలా. వారికి అండగా నిలబడి వారిని అందల మెక్కిస్తుంది. ఒక ఉత్తేజితా యాత్రలా వారికి అండగా నిలబడి వారిని అండగా నిలబడి వారిని అందలమెక్కిస్తుంది. ప్రత్యేక జీవన శైలం కాదనికి సమానమైనది లేదని. కర్షకుల. చెమట చిందించేవాళ్ళు. ఫలం అందనికి కష్టజీవులకి వారికి చాటి చెప్పిన కావ్యం మహాప్రస్థాన గీతం.

మహాప్రస్థానంలో అక్షరాలు అగ్నికణాలు. వాటిలో మాట్లాడే ఆ. మెనుబట్టిర పరిచయించి. మానవులను. సాగించి పరిపూర్ణత్వం ప్రోత్సహిస్తుంది మహాప్రస్థానం. ఆకాశపు అద్దాలు. మెట్ట యాదావిని వెళ్ళిపోవే. కవి తారధాన్ని శ్రీశ్రీ భావార్థం. వ్యక్తిం చూడ.

మహాప్రస్థానంలో గేయాలు. ప్రజల నాలుకలపై రంగస్థలం పై నిత్యం నాట్యం చేస్తూ ఉంటాయి. ఎందరో మారిన చిన్నకల్పనే కథానాయకగాను కుక్కపిల్ల. అగ్గిపుల్ల. సబ్బుబిళ్ళ. కథానాయకులగాను. నిలిపి గౌరవించిన కావ్యం మహాప్రస్థానం.

చిన్న పిల్లలను సరించి చెప్పింది. శైశవగీతి. ప్రతి ప్రయాణం. మార్గం; పథం. ఎరుగని. ప్రాంతాల్లారా! ఆ పాటలు. పాడుకోండి! పరదేశ వీధులలో. 'అని చెప్పిన ది సమస్త విశ్వం. వినరో. లోకులు. భాగ్య విధాతలు.' అని చెప్పి ముందు. సందర్శిస్తే. మహాప్రస్థానం లోకానికి చాటి చెప్పాలి. సాహిత్యం. మహాప్రస్థానం లోకానికి చాటి చూపించింది.

శ్రీశ్రీ మహాప్రస్థానంలో రచించిన ప్రతిజ్ఞ గేయం.

శ్రీశ్రీ కవితా సౌందర్యానికి అద్దం పడుతుంది. ఆయన కవితా

'భావి వేదముల జీవనాదములు

జగత్తుకంతా వ్యక్తి స్వనమే.

కార్మిక లోకపు కల్యాణానికి, శ్రామిక లోకపు సౌభాగ్యానికి సమర్పణంగా

సమర్చనంగా.

కర్షక వీరుల కాయం నిండా

కాలువ కట్టే ఘర్మజలానికి ఖరీదు లేదోయ్.

త్రిలోకాలలో. త్రికాలాలలో.

శ్రామిక జీవన సౌందర్యానికి సమానమైనది లేనే లేదు.

ఏలుదంటే చకచకటి అభ్యుదయము కవితాంశముల్. శ్రీశ్రీ నాడు.

విశిష్టమైన కవి.

D.yamini II B.voc Aquaculture

# పర్యావరణ పరిరక్షణ.

ఈ భూమి మీద మానవుడు ఆవిర్భవించింది మొదలు తనకు కావాల్సిన చుట్టూ ఉన్న ప్రకృతి నుండి ఆహారం పదార్థాలలో తన అవసరాన్ని సమకూర్చుకుంటూ జీవనాన్ని ప్రారంభం ప్రారంభించాడు. ప్రకృతిలో ఆహారంతో భూమి, నీరు, వాతావరణం, అడవులు. మొదలైనవి ఉపయోగించుకుంటూ తన జీవితంలో సమస్త వస్తువులను ఉత్పత్తి చేసుకుని కోరికలు తీర్చుకుంటూ సుఖవంతమైన జీవితం కొనసాగిస్తున్నాడు. అతడు ప్రకృతిలోని భూమి, నీరు, వాతావరణం, అడవులు - వీటి సమాహారమే పర్యావరణం.

పర్యావరణం ఎలా కాలుష్యానికి గురి అవుతుంది మానవుడు భూమిని తీసుకొని ఆక్రమిస్తే భూసారం తగ్గిపోతుంది ప్రకృతి సహజ వనరులు రసాయనిక ఎరువుల వల్ల భూమి ఉత్పాదక శక్తి నశింపజేస్తుంది. ఫలితంగా పంటలు పండించలేని భూములు మారిపోతున్నాయి.

రెండవది గాలి, గాలిలో ఆక్సిజన్, నైట్రోజన్ వంటి వాయువులు ఉన్నాయి. ఆక్సిజన్ ప్రాణవాయువు అన్నింటికీ ఉపయోగపడే ఓజోన్ వాయువు. ఇది ఒక పొరలా భూగోళాన్ని చుట్టి ఉండి సూర్యుని నుండి వెలువడే అతి నీలలోహిత కిరణాలను భూమిపై పడకుండా కాపాడుతుంది.

మూడవది నీరు. నీరు జీవకోటికి ప్రాణాధారం. నేడు ఆ నీరు కూడా కలుషితమైపోతుంది. పరిశ్రమల నుండి వెలువడే వ్యర్థపదార్థాలు, సబ్బులు, రసాయనాలు, ప్లాస్టిక్ వస్తువులు - వంటివి నీటిలో కలిసినప్పుడు నీరు కలుషితమైపోతుంది

ఇక రైతుల విషయానికి వస్తే, నేటికీ గ్రామీణ ప్రాంతాల వారు ఆహారం కోసం పూర్తిగా రైతుల వంటి చెట్లను సంరక్షిస్తున్నారు. కేవలం చెట్లు నాటితే కొన్ని ప్రయోజనాలు ఉంటాయి. నాటిన సంరక్షించాలి. పర్యావరణం చెట్లను ఎక్కువగా పెంచడం ద్వారా ఎంతో మేలు చేస్తాయి. మనకి ఎంతో ఉపయోగపడుతున్న చెట్లను కాపాడాలి. అందుకనే "వృక్షో రక్షతి రక్షితః" అంటున్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యతను గుర్తించటం అంతర్జాతీయ సదస్సులు ఎన్నో నిర్వహించబడినాయి. నిర్వహించబడుతున్నాయి. ఐక్యరాజ్య సమితి మొదలు 2008 సం॥లో దాదాపుగా 120 దేశాలు పాల్గొని పర్యావరణ పరిరక్షణకై ఎన్నో పథకాలు వాటిని సమర్థవంతంగా అమలుచేసి రైతుల సంరక్షణకు కృషిచేస్తున్నాయి. ప్రతి సం॥ జూన్ 5 వ తేదీన పర్యావరణ దినంగా జరుపుకుంటున్నారు.

కేవలం పర్యావరణ పరిరక్షణ అనేది ఒక దేశానికో, ఒక ప్రాంతానికో సంబంధించినది కాదు. ఇది ప్రపంచ వ్యాప్తంగా ఎదుర్కొంటున్న సమస్య. అందుకే ఐక్యరాజ్యసమితి 1970లో పర్యావరణ పరిరక్షణ కోసం నైరోబీలో ఒక అంతర్జాతీయ సదస్సు నెలకొల్పింది. భారత ప్రభుత్వం 1980లో రైతుల సంక్షేమానికి నిర్ణయించింది. అంతర్జాతీయ పరిరక్షణకు గల్లంతైన ఎందరో మనుగడ సాధనం. మేల్కొంటే ఉపయోగపడు !

15

M. సాత్విక
2nd B.A.

# ప్రకృతి వైపరీత్యాలు:—

**ప్రకృతి వైపరీత్యాలు-రకాలు:—** భారతదేశం అనేక ప్రకృతి విపత్తులకు నిలయము. దేశానికి మూడువైపుల సముద్రం వ్యాపించి ఉంది. సముద్రతీరం సుమారు 7 వేల కిలోమీటర్లు ఉంది. ఉత్తరాన హిమాలయ పర్వతాల వల్ల గంగా యమునా వంటి జీవ నదులు ఉద్భవిస్తున్నాయి. ఇటువంటి భౌగోళిక పరిస్థితులు మనదేశానికి కావలసిన వనరులను సమకూరుస్తున్నాయి. ఒక్కోసారి ఋతుపవనాలు బలంగా వీచితే మన దేశ సముద్రతీరాల్లో తుఫానులు వచ్చే ప్రమాదముంది. వర్షాలు అధికంగా కురిస్తే అవి నదులకు వరదలు కలిగిస్తాయి. భూకంపాలు వరదలు తుఫానుల కంటే ఎక్కువ ప్రమాదకరమైనవి.

**వరదలు:—** పర్వతాల్లో పుట్టే నదులు ఉపనదులకు హిమాలయాల్లో పుట్టే గంగా, బ్రహ్మపుత్ర నదులకు పశ్చిమ కనుమల్లో పుట్టే కృష్ణా నదికి. వింధ్య పర్వతాలలో పుట్టే నర్మదాకి వర్షాలు అకస్మాత్తుగా కురిసినప్పుడు వరదల వల్ల జన, పశు, ప్రాణనష్టం ఆస్తి నష్టం కలుగుతుంది. ఉదాహరణకు. ఒరిస్సా రాష్ట్రానికి ప్రతి సంవత్సరం కలుగుతుంది 1953 లో ఆంధ్రాలో వచ్చిన గోదావరి వరద ఉత్తర్ప్రదేశ్ బంగ్లాదేశ్ లలో తరచూ వరదలు రావటం మనకు అనుభవంలో ఉన్నాయి.

**తుఫానులు:—** నైరుతి ఋతుపవనాలు మనకు వర్షాన్ని ఇస్తున్నాయి. అయితే ఈశాన్య ఋతుపవనాలు బలంగా ఒక్కోసారి గంటకు వంద మైళ్ళ వేగంతో

సముద్రంపై ఉద్భవించే పెనుగాలి వీచితే తుఫానుగా మారు
ప్రారంభంలో ఇవి చాలా తక్కువ అల్పపీడనాలుగా ఏర్పడతాయి.
ప్రాణనష్టం ఈ వర్షాకాలంలో వచ్చిన
తుఫానుల వల్ల కలిగిన ప్రాణ నష్టం కోట్లలకు
ఉంటుంది ఆస్తి నష్టం ఉంది. దీనిని బట్టి తుఫాను
వచ్చినప్పుడు దాని నుండి రక్షణ పొందడానికి కల్పి
ంచుకొనుట సాధ్యమైనది. ఈ తుఫాను ప్రభావం
వాతావరణ శాఖ వారు ముందే తెలిపి
రేడియో ద్వారా ప్రకటించి హెచ్చరిస్తారు.

**భూకంపాలు:-** ప్రకృతి వైపరీత్యాలలో అత్యంత
ప్రమాదకరమైనది భూకంపం. ఇది ఎప్పుడు వస్తుందో
తెలుసుకొనే ముందే శాస్త్రవేత్తలు శాస్త్ర పరిజ్ఞానం
అభివృద్ధి చెందలేదు. ప్రపంచ వ్యాప్తంగా
భూకంపాల ప్రమాదం పెరిగిపోయింది. భూమిలో వచ్చే
ప్రకంపనలు ఈ భూకంపాలకు కారణం. వీటి
ప్రభావంతో నేల బీటలు పడి పెద్ద పెద్ద పగుళ్లు
ఏర్పడి ఉండిపోతుంది ఇది వచ్చి భవనం కూలిపోయి
1968లో భూకంపం వల్ల భూకంపాల ఉష్ణోగ్రత
80 రోజుల వరకు సముద్రాలలో ప్రయాణం

******

# * అసలైన అన్నదమ్ములు *

చిలుకలపాలెం అనే ఊళ్ళో రామయ్య, కృష్ణయ్య అనే అన్నదమ్ములుండేవారు. ఒకరంటే ఒకరికి అమితమైన ప్రేమ. పెద్దవాళ్ళయ్యాక ఒక్కచోటే పెరిగారు. పెళ్ళిళ్ళయ్యాక, తల్లి-దండ్రులు చనిపోయాక వివిధ కారణాల వల్ల ఇష్టం లేకపోయినా వేరు వేరు కాపురాలు పెట్టుకున్నారు. ఉన్న పొలాన్ని ఇద్దరూ పంచుకుని వ్యవసాయం చేసేవారు. 'అన్నయ్యకు పిల్లలు లేరు. రేపటి కోసం వెనకేసుకోకపోతే ఇబ్బందులు పడతాడేమో...' అనే భావనతో తన పొలం పండగానే ఒక్కో బస్తాల ధాన్యాన్ని తీసుకెళ్ళి ఎవరికీ తెలియకుండా అన్న ధాన్యపుకొట్టంలో పోసేవాడు, కృష్ణయ్య. రామయ్యకి కూడా తమ్ముడంటే అంతే ప్రేమ. అందుకే 'మేము ఇద్దరమే ఉంటాం. తమ్ముడికి ముగ్గురు పిల్లలు. వాళ్ళని చదివించాలంటే సంపాదన ఎలా తెచ్చుకుంటాడో' అనుకుంటూ తన పొలంలోంచి ఒక్కో బస్తాల వడ్లను తీసుకెళ్ళి ఎవరూ చూడని సమయంలో తమ్ముడి గాదెలో పోసేవాడు. అలా ఏళ్ళు గడిచాయి. ఒక రోజు ఒకరి ధాన్యపు కొట్టంలో ఒకరు ధాన్యం పోయబోతుంటే ఎదురు

వచ్చారు. జరుగుతున్న విషయం తెలుసుకున్న అన్నదమ్ము-లిద్దరూ ఆనందాశ్చర్యాలకు గురయ్యారు. తన తమ్ముడి గొప్పతనం గురించి అన్న, అన్నయ్య ప్రేమ గురించి తమ్ముడేమో ఊళ్ళో వాళ్ళకు చెప్పుకుంటూ అన్నదమ్ములంటే రామయ్య, కృష్ణయ్యల్లా ఉండాలి అని చెప్పుకునేవారు ఊరివాళ్ళంతా.

---

19 G. R. N. V. Akshith
I B.com (CA)

## బాబూ రాజేంద్ర ప్రసాద్ :-

బాబూ రాజేంద్ర ప్రసాద్ ఒక గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు భారత రాజ్యాంగ నిర్మాణ శిల్పి 1948 నుండి 1950 వరకు భారత రాజ్యాంగ ముసాయిదా తయారీ కోసం ఏర్పడిన సంఘానికి అధ్యక్షత వహించాడు. భారత దేశ మొట్ట మొదటి రాష్ట్రపతిగా కొద్ది కాలం పాటు కేంద్ర మంత్రిగా కూడా పనిచేసాడు. భారతదేశ స్వాతంత్ర్య సమరంలో ఒక ముఖ్య నాయకుడు కూడా. ప్రజలు ఇతనిని ప్రేమగా గౌరవంగా బాబూ అని పిలిచేవారు.

## విషయ సూచిక :-

1, బాల్యము మరియు విద్యాభ్యాసము
2, స్వాతంత్ర్య సమరంలో
3, మరణము మరియు వారసత్వం
4, ఇవి కూడా చూడండి
5, మూలాలు

1, **బాల్యము మరియు విద్యాభ్యాసము** :- బాబూ రాజేంద్ర ప్రసాద్ బీహార్ రాష్ట్రంలో శివాన్ జిల్లాలోని జిరాదేయ్ గ్రామంలో 1884 లో డిసెంబరు మూడున జన్మించాడు. అతని తండ్రి మహదేవ్ సహాయ్ సంస్కృతం మరియు పర్షియన్ భాషలలో పండితుడు. తల్లి కమలే దేవి ఎప్పుడూ రామాయణం నుండి కథలు వివరించేది. ఐదవ ఏట పర్షియన్ భాషను నేర్చుకోవడానికి ఒక మౌల్వీ దగ్గరకు పంపబడ్డ ఛాప్రా ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక విద్యాభ్యాసం చేసాడు 12 సంవత్సరాల వయసులోనే రాజవంశీ దేవిని వివాహం చేసుకున్నాడు. అతడు తరువాత విద్య కొరకు పాట్నాలో తన అన్న మహేంద్ర ప్రసాద్ వద్ద ఉంటూ టి.కె. ఘోష్ పాఠశాలలో చదువుకున్నాడు. మరల ఇంగ్లీషు మాధ్యమ ప్రభుత్వ పాఠశాల నుండి కలకత్తా విశ్వ విద్యాలయం ప్రవేశ పరీక్షలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుడయ్యాడు.

Scanned with OKEN Scanner

అప్పుడూ కలకత్తా ప్రెసిడెన్సీ కాలేజీలో చేరాడు మొదట్లో సైన్సు విద్యార్థి. అతని అధ్యాపకులలో జగదీష్ చంద్రబోసు ప్రఫుల్ల చంద్ర రాయ్ మొదలైనవారు ఉన్నారు. కాలేజీలో చదువుతూ సాంఘిక శాస్త్రం పై మమకారం పెంచుకుని అటువైపు తన దృష్టి మరల్చాడు. ఆర్థిక శాస్త్రంలో ఎం. ఎ. పిదప బి. ఎల్. ఆ తర్వాత ఎం. ఎల్ పూర్తి చేసి డాక్టరేట్ కూడా పొందాడు. రాజేంద్ర ప్రసాద్ వయస్సు -తకున్నడు మరల ఇంకొసారి భార్యా తన అన్నతో కలిసి ఇదేన పేరుగా హాస్టలులో నివసించాడు. అన్నతో కలిసి స్వదేశీ ఉద్యమాన్ని నడిపాడు.

19 లో కాంగ్రెస్‌లో చేరాడు. కానీ అతని కుటుంబ పరిస్థితి ఏమంత బాగాలేదు. కుటుంబం తన సంపాదనకై ఎదురు చూస్తున్న తరుణంలో స్వాతంత్ర్య సమరంలో పాల్గొనేటపు -ప్పు గారిని అనుమతి అడిగాడు అతడు అందుకు ఒప్పుకోక మరల్చాడు. ఆర్థిక పాయటం 1916 లో బీహార్ మరియు ఒడిశా రాష్ట్రాల హైకోర్టులలో చేరాడు. ఏదైనా విషయంగా పరిశీలిస్తున్నప్పుడు. తన వాదనకు వ్యతిరేకంగా ఎవరైనా ప్రమాణాలు చూపి -తకయాయినప్పుడు. న్యాయమూర్తులు రాజేంద్ర ప్రసాద్‌నే ప్రమాణ పత్రమని అడిగారు.

స్వాతంత్ర్య సమరంలో :- న్యాయవాదిగా జీవితాన్ని ప్రారంభించిన -నతి కాలంలోనే స్వాతంత్ర్య పోరాటం వైపు ఆకర్షితుడయ్యాడు. 1918 -సర్చ్ లైట్ అనే ఆంగ్ల పత్రికను. ఆ తర్వాత దేశ్ అనే హిందీ పత్రికను నడిపాడు. 1921 లో మహాత్మా గాంధీ పిలుపు మేరకు పట్నాయకం తరుణంలో విశ్వవిద్యాలయంలో తన సెనేటర్ పదవికి రాజీనామా చేశాడు. పాశ్చాత్య విద్యలను బహిష్కరించమని

గాంధీజీ ప్రోత్సహించినప్పుడు తన కుమారుడు మృత్యుంజయను (పాట్నా విశ్వవిద్యాలయం) చదువు మానిపించాడు. జనవరి 15, 1934 న బీహార్‌లో భూకంపం వచ్చినప్పుడు రాజేంద్ర ప్రసాద్ జైలులో ఉన్నారు. రెండు రోజుల అనంతరం ఆయనని విడుదల చేశారు. వెంటనే రాగానే అతను నిధులను సేకరించడం మొదలుపెట్టారు. అది భూకంప బాధితుల సహాయార్థం అతను సేకరించిన నిధులు (38 లక్షలు) అప్పట్లో వైస్రాయ్ సేకరించిన నిధులకు మూడింతలు ఉన్నాయి.

మరణము మరియు వారసత్వం :- పదవీ విరమణ తర్వాత కొన్ని నెలలకు అనగా సెప్టెంబర్ 1962 లో అతని భార్య రాజవంశీ దేవి చనిపోయింది. మరణానికి నెలరోజుల ముందు తన కుటుంబానికి ఒక ఉత్తరం రాసుకున్నాడు. అందులో ఇలా చెప్పారు. నాకు అంతిమ దశకు చేరుతున్నట్లు అనిపిస్తుంది. ఏదైనా చేసే శక్తి అంతమవుతుంది. ఉనికి అంతమవుతుంది. ఫిబ్రవరి 28, 1963 న రాం రాం అంటూ కన్నుమూశాడు.

ఇవి కూడా చదవండి :-

మహాత్మా గాంధీ

మూలాలు :-

1. ఇంతకుముందు ఉన్న రాష్ట్రపతుల సరిగా భారత ప్రభుత్వం వారి అధికారానికి వెబ్‌సైట్ లో చూడండి
2. కాంగ్రెస్ పార్టీ వెబ్‌సైట్‌లో

— o —

జాతీయ సైన్స్ దినోత్సవం   N Sujana II B.sc (com)

## National Science Day 2024:

ఎందుకు ఫిబ్రవరి 28వ తేదీననే నేషనల్ సైన్స్ డే జరుపుకుంటాం?

జాతీయ సైన్స్ డేను ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28వ తేదీన ఘనంగా జరుపుకుంటాం. భౌతిక శాస్త్ర పరిశోధనలను మలుపు తిప్పిన క్లిష్టమయిన రామన్ ఎఫెక్ట్ (Raman effect) ను భారతీయ శాస్త్రవేత్త సివి రామన్ కనుగొన్నది 1928, ఫిబ్రవరి 28. అందువల్ల ఆ తేదీన జ్ఞాపకార్థం జాతీయ సైన్స్ డేను జరుపుకుంటాం.

భూమిపై ప్రతి ఒక్కరి జీవితంలో సైన్స్ ముఖ్యమైనది. కొన్నిసార్లు మనకు తెలియనప్పుడు కూడా, మనం సైన్స్ మరియు దాని అనువర్తనాలను మన దైనందిన జీవితంలో ఉపయోగిస్తూ ఉంటాము. సైన్స్, దాని అనువర్తనాలు మన జీవితాన్ని సరళీకరించిన మార్గాలు, అవి మనకు విషయాలను ఎంత సులభతరం చేసిందో గుర్తించడం చాలా ముఖ్యం. మన జీవితంలో సైన్స్ యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచుకోవడానికి, మన జీవితాలను సరళతరం చేయడానికి అవిశ్రాంతంగా శాస్త్రవేత్తలు చేస్తున్న ప్రయత్నాలను గుర్తించడానికి ప్రతి సంవత్సరం జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటారు.

ఎప్పుడు? ఎందుకు?

ప్రతి సంవత్సరం, ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటారు. చంద్రశేఖర వెంకట రామన్ భారత్ కు చెందిన ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త. ఆయన రామన్ ఎఫెక్ట్ ను కనుగొన్న రోజును జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటారు.

"పారదర్శక పదార్థం గుండా కాంతి ప్రయాణించినప్పుడు అది చెల్లా చెదురుగా ఉంటుంది. ఇది తరంగదైర్ఘ్యం మరియు శక్తిలో మార్పులకు దారితీస్తుంది. దీనినే రామన్ ఎఫెక్ట్ అంటారు". 1928, ఫిబ్రవరి 28న సి.వి రామన్ ఈ రామన్ ఎఫెక్ట్ ను కనుగొన్నారు. భౌతిక శాస్త్ర రంగంలో ఆయన చేసిన సేవలు కృషికి గాను 1930లో ఆయనకు భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి కూడా లభించింది. ఈ ఆవిష్కరణకు గుర్తుగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటారు.

ఈ ఏడాది జాతీయ సైన్స్ దినోత్సవం థీమ్-
"స్వదేశీ టెక్నాలజీస్ ఫర్ వికసిత్ భారత్"

# (C.V. Raman) సి.వి. రామన్ 27

Adha Latha B.Sc II year (Chem)

సి.వి. రామన్ నవంబర్ 7, 1888 లో జన్మించారు. ఈయన భారతదేశానికి చెందిన భౌతిక శాస్త్రవేత్త. రామన్ ఎఫెక్ట్‌ను కనిపెట్టాడు. 1930 డిసెంబరులో రామన్‌కు నోబెల్ బహుమతి వచ్చింది. 1954లో భారత ప్రభుత్వం ఆయనను భారతరత్న పురస్కారంతో సత్కరించింది. ఆయన పరిశోధన ఫలితాలను ప్రచురించిన రోజును ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించింది.

## బాల్యం, విద్యాభ్యాసం

చంద్రశేఖర వెంకటరామన్ 1888 నవంబరు 7న చెందిన తిరుచి-రాపల్లి సమీపంలోని అయ్యన్ పేట్టాయ్ అనే గ్రామంలో (బ్రాహ్మణ) కుటుంబంలో చంద్రశేఖర అయ్యర్, పార్వతి అమ్మాళ్ దంపతులకు జన్మించాడు. తాను ఐదుగురు సహోదరులలో రెండవవాడు. తన తండ్రి స్థానిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేశాడు. తాను 1882లో తన తండ్రి విశాఖపట్నంలో ఎ.వి. నరసింహారావు కళాశాలలో భౌతిక శాస్త్ర ఆచార్యునిగా ఉద్యోగంలో చేరినందున వారి కుటుంబం విశాఖపట్నంలో నివాసముంది.

1907లో ఉద్యోగరీత్యా కలకత్తాకు బదిలీ అయ్యారు. అక్కడ ఇండియన్ సైన్స్ అసోసియేషన్‌కు రోజూ వెళ్ళి పరిశోధనలు చేసుకునేవారు. రామన్ ఆసక్తిని గమనించిన కలకత్తా విశ్వవిద్యాలయం ఉపకులపతి అశుతోష్ ముఖర్జీ బ్రిటిష్ ప్రభుత్వానికి లేఖ రాస్తూ.. రామన్ సైన్స్ పరిశోధనలను పూర్తి కాలానికి వినియోగించుకుంటే బాగుంటుందని సూచించారు. కాని, బ్రిటిష్ ప్రభుత్వం అంగీకరించలేదు. ఉద్యోగానికి రాజీనామా చేసి పరిశోధనలు కొనసాగించారు.

తాను అనుకున్నట్లే 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ అంటే పారదర్శకంగా ఉన్న ఘన లేదా ద్రవ లేదా వాయుపదార్థము

కాంతిని ప్రసరింపజేసినప్పుడు అది తన స్వభావాన్ని మార్చుకుంటుంది
కూడా ఈ దృగ్విషయాన్ని 1928 మార్చి 16న బెంగుళూరులో జరిగిన
శాస్త్రీయ సదస్సులో చూపించాడు. అందుకే బ్రిటీష్ ప్రభుత్వం
1929లో నైట్‌హుడ్ బిరుదులో సత్కరించింది. ఈ రామన్ ఎఫెక్ట్
కనుగొన్నదని, అందులో 200రూపాయలు కూడా ఖర్చు చేయని
సందర్భంలో ఆ దృగ్విషయం నిరూపణ జరగడం అద్భుతమైనదని
ప్రపంచ శాస్త్రజ్ఞులందరూ రామన్‌ను అభినందించారు. ఈయన
పరిశోధన యొక్క విలువను గుర్తించి 1930లో నోబెల్ బహుమతి
ప్రదానం చేశారు. ఆ మహానీయుని సేవలను భారత ప్రభుత్వం
గుర్తించి 1954లో 'భారతరత్న' అవార్డు బహుకరించిన సమయంలో
సందేశాత్మక ఉపన్యాసం ఇస్తూ 'విజ్ఞాన శాస్త్ర సాంకేతిక ప్రయోగశాలల
సహకారంలో వికసించదు. నిరంతర పరిశోధన, స్వాతంత్ర్యంగా
ఆలోచించే ప్రవృత్తి ఇవే వికాసం చేయగలవన్నారు.
అంతిమ దశ వరకు భారతదేశంలో సైన్స్ అభివృద్ధికి పాటుపడ్డ
ఆ మహానీయుడు 1970 నవంబర్ 20న భౌతికంగా కనుమూసినా
ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవంగా
ప్రకటించుకొని ఆయన్ను చిరంజీవిగా మనమందరం నిలిపాము. కొన్ని
సంస్థలు ఆయన పేరు మీద టాలెంట్ టెస్టులు, సైన్సుకు సంబంధించిన
కార్యక్రమాలు చేపడుతున్నాయి. విద్యార్థిని, విద్యార్థులు ఆయన స్ఫూర్తిని
పొందుతూ సైన్స్ అంటే మక్కువ కలిగేలా చేస్తున్నాయి. 1928లో
ఫిబ్రవరి 28న ఈ రామన్ ఎఫెక్ట్‌ను కనుగొన్న సందర్భాన్ని
పురస్కరించుకుని భారతదేశంలోని ఫిబ్రవరి 28న జాతీయ
విజ్ఞాన దినోత్సవంగా (నేషనల్ సైన్స్‌డే) జరుపుకుంటారు.

Scanned with OKEN Scanner